క్లుప్తంగా

తల్లిపాల వారోత్సవం


కాసర్లపహాడ్‌లో తల్లిపాల వారోత్సవాన్ని నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు

అర్వపల్లి : ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గురువారం కాసర్లపహాడ్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు భూపతి శ్రీనివాస్‌గౌడ్, ఏఎన్‌ఎం తప్పెట్ల నాగరాణి, అంగన్‌వాడీ టీచర్లు లింగంపల్లి రేణుక, కవిత, ఆశా కార్యకర్తలు సుజాత, అన్నపూర్ణ, ఆయా ధనమ్మ, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

మద్దిరాల : ఎప్పుడో ఐదేళ్ల క్రింద మాఫీ చేయాల్సిన రుణాలను మాఫీ చేయకుండా ఇప్పుడు చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పాక అమృతమల్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలోనే రూ.25వేల నుంచి రూ.50వేల వరకు రుణాలను మాఫీ చేశామని, ఇప్పుడు రూ.31వేల నుంచి రూ.41వేల వరకు చేస్తున్నామని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి ప్రకటించడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఎవరి రుణాలు మాఫీ అవుతాయో తెలియక రైతులు అయోమయంలో ఉన్నారని తెలిపారు. బీఆర్‌ఎస్‌ను ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు మామునూరి ఉపేందర్‌గౌడ్, రేసు లింగయ్య, శ్యాం, సాయి, బొట్టు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ ముట్టడిని విజయవంతం చేయాలి


తిరుమలగిరిలో వైద్యాధికారికి వినతిపత్రం అందజేస్తున్న సెకండ్ ఏఎన్‌ఎంలు

తిరుమలగిరి : ఈ నెల 4వ తేదీన జరిగే చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న సెకండ్ ఏఎన్‌ఎంలు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం వైద్యాధికారి మల్లెల వందనకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సెకండ్ ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత


ఆర్థికసాయం అందజేస్తున్న దాతలు

చివ్వెంల : మండల పరిధిలోని మున్యానాయక్ తండాకు చెందిన ధరావతు లింగా గత నెల రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి చేయిని కోల్పోయాడు. దీంతో గురువారం ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో అతడికి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు భానోతు సురేష్ నాయక్, లింగానాయక్, ధరావతు బుజ్జి, శ్రీను, వినోద్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు నైపుణ్యం పెంపొందించుకోవాలి

అర్వపల్లి : ఉపాధ్యాయులు బోధన నైపుణ్యాలను పెంపొందించుకొని విద్యార్థులకు అర్థమయ్యేరీతి లో బోధించాలని ఎంఈఓ బాలు నాయక్ కోరారు. అర్వపల్లిలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో రెండు మండలాల ఉపాధ్యాయులకు రెండో రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నోడల్ అధికారులు జెల్లా ప్రసాద్, ప్ర భాకర్, సీఎస్‌ఓలు కె. తవిత, డి. చాంప్లా, నారాయణ, వెంకన్న, డీఆర్పీ ప్రశాంతి, ఎమ్మార్పీలు యో గాచార్య, డాక్టర్ పగిళ్ల సైదులు, సీహెచ్. నాగరాజు, సత్యనారాయణరెడ్డి, గంట యల్లయ్య పాల్గొన్నారు.

ప్రజల సహకారంతో స్వచ్ఛ కోదాడ సాధ్యం

కోదాడఅర్బన్ : ప్రజల సహకారంతోనే కోదాడను స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుందని మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని లారీ అసోసియేషన్ కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షణ్‌పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మున్సిపల్ సిబ్బందికి పట్టణ ప్రజలు సహకరించి స్వచ్ఛ సర్వేక్షణ్‌లో కోదాడను ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా లారీ అసోసియేషన్ నాయకులు కమిషనర్‌ను శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో లారీ ఓనర్స్ నాయకులు నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, రామారావు, మధార్, నర్సయ్య, నరసరాజు, ప్రసాద్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

పనుల్లో నిర్లక్ష్యం.. రైతులకు శాపం

- తాటిపాముల–అనంతారం గ్రామాల మధ్య బిక్కేరు వాగుపై రూ.10.05కోట్లతో చెక్ డ్యాం నిర్మాణం
- కాంట్రాక్టు కంపెనీ నిర్లక్ష్యం కారణంగా చెక్ డ్యాం వద్ద కోతకు గురైన భూమి
- వరద నీరంతా వ్యవసాయ భూముల్లోకి చేరుతుండడంతో ఆందోళనలో రైతులు


తాటిపాములలో నిర్మించిన చెక్ డ్యాం


చెక్ డ్యాం పక్క నుంచి వెళ్తున్న వరద నీరు

తిరుమలగిరి : తిరుమలగిరి మండలం తాటిపాముల–అనంతారం గ్రామాల మధ్య బిక్కేరు వాగుపై రూ.కోట్లు ఖర్చు పెట్టి నిర్మించిన చెక్ డ్యాం రైతులకు నిరుపయోగంగా మారింది. బిక్కేరు వాగు నుంచి వచ్చే వరదను ఒడిసి పట్టి నిల్వ చేయడంతో పాటు స్థానికులకు తాగు నీరు అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం చెక్ డ్యాం నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. ఈ చెక్ డ్యాం నిర్మాణం కోసం 2020లో నాబార్డు ద్వారా రూ.10.05 కోట్ల నిధులు మంజూరయ్యాయి. చెక్ డ్యాం నిర్మాణ పనులను సీ5 కంపెనీ టెండర్ల ద్వారా దక్కించుకొని పనులను ప్రారంభించింది. కానీ రెండేళ్లు దాటినా ఇంకా పూర్తిస్థాయిలో పనులు జరుగలేదు. ఇప్పటి వరకు జరిగిన పనులు కూడా సరిగాలేకపోవడంతో నీళ్లు చెక్ డ్యాం వద్ద నిలువకుండానే సైడ్‌ల వెంబడి వృథాగా పోతున్నాయి. గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరద ఉధృతి ఎక్కువై చెక్ డ్యాం పక్క నుంచి భూమి చాలా దూరం కోతకు గురై నీరంతా రైతుల భూముల్లోకి చేరుతోంది. దీని ఫలితంగా రైతుల భూములు కూడా కోతకు గురవుతుండడంతో వారంతా ఆందోళన చెందుతున్నారు. చెక్ డ్యాంకు ఇరువైపులా బండులు (మట్టి కట్టలు) నిర్మించక పోవడంతోనే ఈ పరిస్థితి నెలకొందని రైతులు అంటున్నారు. చెక్ డ్యాం నిర్మాణం చేపట్టిన సీ5 కంపెనీకి అధికారులు మూడుసార్లు ఈఓటీలు (ఎక్స్‌టెన్షన్ ఆఫ్ టైం) ఇచ్చినా సదరు కాంట్రాక్టరు పనులు పూర్తి చేయలేదు. దీంతో నీటి పారుదల శాఖ అధికారులు సీ5 కంపెనీకి పలుసార్లు నోటీసులు కూడా ఇచ్చారు. కానీ కంపెనీ వాళ్లు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా చెక్ డ్యాం వద్ద కోతకు గురైన చోట బండులు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని, నీరంతా వృథా కాకుండా చూడాలని రైతులు అధికారులను కోరుతున్నారు.

కంపెనీకి నోటీసులు ఇచ్చాం

బిక్కేరు వాగుపై చెక్ డ్యాం నిర్మాణం చేపట్టిన కంపెనీకి నోటీసులు ఇచ్చాం. చెక్ డ్యాం నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు. చెక్ డ్యాం పక్క నుంచి నీరు వృథాగా పోతుంది. త్వరలోనే పనులు చేపడతాం.
– విజయ్‌కుమార్, ఈఈ

భక్తి, ఆధ్యాత్మిక కథల పోటీలు


విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న సభ్యులు

భానుపురి : ఆధునిక కాలంలో పిల్లలకు మన సంస్కృతి, సంప్రదాయాలను నేర్పించాలన్న ఉద్దేశంతో భక్తి, ఆధ్యాత్మిక కథల పోటీలు నిర్వహిస్తున్నట్లు దేవాలయాల ధార్మిక సంఘాల ఐక్య వేదిక కన్వీనర్లు తోట శ్యాంప్రసాద్, సేవాలాల్ అన్నారు. గురువారం పట్టణంలోని భగవద్గీత మందిరంలో తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్, దేవాలయాలు, ధార్మిక సంఘాల ఐక్యవేదిక సూర్యాపేట ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ఆధ్యాత్మిక, భక్తి, సామాజిక, సందేశాత్మక కథల పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సీనియర్, జూనియర్ విభాగంలో బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో నాగవల్లి ప్రభాకర్, పర్వతం శ్రీధర్, భగవద్గీత మందిరం అధ్యక్షుడు మొరిశెట్టి రామ్మూర్తి, న్యాయ నిర్ణేతలు గుండా రమేష్, నాగవెల్లి దశరథ, నల్లన్ చక్రవర్తుల రోజా, ఓలేటి రాధాకృష్ణమూర్తి, శ్రీలత పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం


నగదు ప్రోత్సాహకం అందజేస్తున్న దాత

మద్దిరాల : విద్యార్థులు కష్టపడి చదివితే సాధించలేనిది ఉండదని ఖమ్మంలోని అరవింద మెడికల్స్‌కు చెందిన కోదాటి సత్యనారాయణ–హేమలత దంపతులు అన్నారు. చిన్ననెమిల ప్రభుత్వ పాఠశాలలో గత సంవత్సరం 10వ తరగతిలో 100శాతం ఉతీర్ణత సాధించడం పట్ల పాఠశాల విద్యార్థులకు రూ.35వేల నగదు పురస్కారాలను బహుమానంగా అందజేశారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన కేతం పవన్‌కు రూ.10వేలు, గుగులోతు వెంకటేష్‌కు రూ.5వేలు, యాట సుధకు రూ.5వేలు, వైశాలికి రూ.4వేలు, ఇతర విద్యార్థులకు రూ.1000 చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సూరారపు గౌతమి రాజు, ప్రధానోపాధ్యాయుడు శివయ్య, ఎస్‌ఎంసీ చైర్మన్ అనంతుల వెంకన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు, దాత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై కళాజాతా


కళాజాతా నిర్వహిస్తున్న కళాకారులు

నూతనకల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమం పథకాలు, హరితహారంపై తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని మాచనపల్లిలో కళాజాతా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాజాతా జిల్లా అధ్యక్షుడు మేడిపల్లి వేణు మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. హరితహారం ద్వారా నాటిన మొక్కల సంరక్షణ, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అనుసరించాల్సిన విధానాలపై కళాబృందం ఆధ్వర్యంలో కళాప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు వెన్నెల నాగరాజు, గద్దం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, ఉపేందర్, గజ్జి మంజుల, నాగలక్ష్మి, పల్లెల రాము, శిరీష, ప్రియాంక పాల్గొన్నారు.

తహసీల్దార్ల బాధ్యతలు స్వీకరణ


శ్యాంసుందర్‌రెడ్డి, సూర్యాపేట


మహేందర్‌రెడ్డి, పెన్‌పహాడ్


శ్రీనివాసులు, జాజిరెడ్డిగూడెం


కృష్ణయ్య, ఆత్మకూరు


బ్రహ్మయ్య, నాగారం

సూర్యాపేట రూరల్ : సూర్యాపేట తహసీల్దార్‌గా పి.శ్యాంసుందర్‌రెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో సూర్యాపేట తహసీల్దార్‌గా పనిచేసిన వెంకన్న బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో చౌటుప్పల్ తహసీల్దార్‌గా పనిచేసిన శ్యాంసుందర్‌రెడ్డి బదిలీపై సూర్యాపేటకు వచ్చారు.

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల తహసీల్దార్‌గా జక్కర్తి శ్రీనివాసులు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన యాదాద్రి భువనగిరి జిల్లా చిట్యాల నుంచి బదిలీపై జాజిరెడ్డిగూడేనికి వచ్చారు. ఇక్కడి తహసీల్దార్ యాదగిరిరెడ్డి తుంగతుర్తి మండలానికి బదిలీ అయ్యారు.

ఆత్మకూర్ (ఎస్) : ఆత్మకూర్ (ఎస్) మండల తహసీల్దారుగా సీహెచ్.కృష్ణయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన పుష్ప బదిలీపై వెళ్లారు. తహసీల్దార్ కృష్ణయ్యకు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు.

నాగారం : నాగారం మండల నూతన తహసీల్దార్‌గా వి.బ్రహ్మయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన యాదాద్రిభువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం తహసీల్దార్‌గా పనిచేస్తూ బదిలీపై నాగారం మండల తహసీల్దార్‌గా వచ్చారు. కాగా నాగారం ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా పనిచేస్తున్న హరిశ్చంద్రప్రసాద్ బదిలీపై తుంగతుర్తికి వెళ్లారు.

పెన్‌పహాడ్ : పెన్‌పహాడ్ తహసీల్దార్‌గా మందడి మహేందర్‌రెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో పెన్‌పహాడ్ తహసీల్దార్‌గా పనిచేసిన శేష గిరిరావు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో కొండమల్లేపల్లి తహసీల్దార్‌గా పనిచేసిన మందడి మహేందర్‌రెడ్డి బదిలీపై ఇక్కడకు వచ్చారు.

గ్రామీణ ప్రజల స్థితిగతులపై అధ్యయనం


గ్రామీణ విశ్లేషణ పటం ద్వారా అవగాహన కల్పిస్తున్న సామాజిక విజ్ఞాన విద్యార్థినులు

పెన్‌పహాడ్ : సామాజిక విజ్ఞాన కళాశాల సైఫాబాద్, హైదరాబాద్‌కి చెందిన బీఎస్సీ డిగ్రీ కోర్సు విద్యార్థినులు గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రజల స్థితిగతులపై అధ్యయనం చేసినట్లు కేవీకే గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఎస్.సుగంధి తెలిపారు. గురువారం దూపహాడ్ రైతువేదికలో నిర్వహించిన గ్రామీణ అవగాహన సదస్సులో మాట్లాడారు. విద్యార్థినులు గ్రామస్తులతో సంభాషించి వారి సమస్యలను తెలుసుకున్నారు. వాటిని పరిష్కరించడానికి గ్రామ పటం, రైతులు, రైతు మహిళలు, గ్రామంలో ఎదుర్కొంటున్న సమస్యలు, ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత విషయాలను వెన్ డయాగ్రమ్‌పై చిత్రాల రూపంలో ప్రదర్శించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త డి. ఆదర్శ్, కిరణ్, సర్పంచ్ బిట్టు నాగేశ్వర్‌రావు, ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఏపీఓ రవి, ఏఈఓ గోపి, రైతులు లక్ష్మీనర్సయ్య, అడ్డి శ్రీను, సైదయ్య, స్వర్ణ, విద్యార్థినులు దీపికారెడ్డి, దివ్య, శ్వేతా, పుష్ప ఉన్నారు.

29వ రోజుకు చేరిన జీపీ కార్మికుల సమ్మె


అర్వపల్లిలో గాడిదకు వినతిపత్రం సమర్పించి నిరసన తెలుపుతున్న జీపీ కార్మికులు


ఆత్మకూర్ (ఎస్) : నెమ్మికల్‌లో నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్మికులు

తిరుమలగిరి : తమ డిమాండ్లు నెరవేర్చాలని గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె గురువారం 27వ రోజుకు చేరింది. సమ్మెలో బక్కయ్య, నాగయ్య, రాజు, శోభ, సైదులు, నాగన్న, మహేష్, రమేష్, సైదమ్మ, యాకయ్య, సుధాకర్, రాజు ఉన్నారు.

దండుమైసమ్మ ఆలయం ఎదుట నిరసన

ఆత్మకూర్ (ఎస్) : తమ డిమాండ్లను నెరవేర్చాలని గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె గురువారం కొనసాగింది. ఈ సందర్భంగా నెమ్మికల్ దండుమైసమ్మ ఆలయం వద్ద పంచాయతీ కార్మికులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తన్నీరు వెంకన్న, మండల అధ్యక్షుడు బందారు సైదులు, ఉపాధ్యక్షుడు ప్రసాద్, పవన్, పీటర్, శ్రీను, అశోక్, రమేష్, వీరయ్య, లచ్చయ్య, భిక్షం, షఫీ, మల్సూర్, లింగానాయక్, వెంకటేశ్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

గాడిదకు వినతిపత్రం సమర్పించి నిరసన

అర్వపల్లి : తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం 29వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా జీపీ కార్మికులు గాడిదకు వినతిపత్రం సమర్పించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికుల సంఘం మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు జీడి కృష్ణ, కన్నెబోయిన శ్రీశైలం, గుగులోతు నాగులునాయక్, చెరుకు శంకర్, యాకూబ్, ప్రవీణ్, బాషమియా, యుగేందర్ పాల్గొన్నారు.

చివ్వెంల : మండల పరిషత్ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మె గురువారం కొనసాగింది. సమ్మెలో సాగర్, క్రిష్ణ, ఉప్పలయ్య, రాంబాబు, గోపాల్, ఈదయ్య పాల్గొన్నారు.



తిరుమలగిరిలో సమ్మె..


చివ్వెంలలో..

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం


సూర్యాపేట రూరల్ : ఎండ్లపల్లిలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న రైతులు


తిరుమలగిరి : మామిడాలలో..


అర్వపల్లిలో..


నూతనకల్‌లో..

భానుపురి : రైతుల సంక్షేమమే కేసీఆర్ ధ్యేయమని డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సీఈఓ వాసు, టీఆర్‌ఎస్ నాయకులు శ్రీనివాస్, అంజయ్య, ఉదయ్, రాజు, సురేష్ పాల్గొన్నారు.

కుర్ర సత్యనారాయణకు ఎమ్మెల్సీ ఇవ్వడంపై..

ఎరుకల సామాజిక వర్గానికి చెందిన కుర్ర సత్యనారాయణకు ఎమ్మెల్సీ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం ఆధ్వర్యంలో గురువారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సీఎం కేసీఆర్, మంత్రి జగదీష్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు నలగొండ వెంకన్న, పట్టణ అధ్యక్షుడు మొగిలి రాములు, నాయకులు మొగిలి చిన్న వెంకన్న, రాజు, సాయిరాం, మొగిలి యశ్వంత్, మొగిలి గోపి, లింగమ్మ, ముండాడి ముత్తమ్మ, కుంభం నీలమ్మ, నాగమ్మ, సుమలత, జానమ్మ, ఎల్లమ్మ, లక్ష్మమ్మ, బండమీది లలిత, నల్లగొండ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేసి రైతు పక్షపాతిగా సీఎం కేసీఆర్ నిలిచారని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వంగాల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా గురువారం కేసారం, టేకుమట్ల, ఎండ్లపల్లి, బాలెంల గ్రామాల్లోని రైతువేదికల వద్ద సీఎం కేసీఆర్, మంత్రి జగదీష్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ రామసాని శ్రీనివాస్ నాయుడు, బీఆర్‌ఎస్ నాయకులు కుంట్ల సుదర్శన్‌రెడ్డి, ఉయ్యాల రవి, పులగం రాఘవరెడ్డి, ఉప్పల సైదులు, మల్లెబోయిన శ్రీను, వెంకట్‌రెడ్డి, నక్క జాని, రాంబాబు, వాసుదేవరెడ్డి, లింగారెడ్డి పాల్గొన్నారు.

తిరుమలగిరి : రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేసిన సందర్భంగా బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో గురువారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి మామిడాల, తొండ రైతు వేదికల వద్ద పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతిసతీష్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, వైస్ ఎంపీపీ బొడ్డు సుజాత, గోపాల్‌రెడ్డి, మల్లయ్య, దయా యాదవ్, రామాంజనేయులు, రవీందర్, షకీల్, లింగన్న, కొమ్ము శ్రీను, సురేష్, మల్లేష్, నాయకులు పాల్గొన్నారు.

అర్వపల్లి : రైతులకు పంట రుణాలను మాఫీ చేయడాన్ని హర్షిస్తూ గురువారం అర్వపల్లి, కొమ్మాల, జాజిరెడ్డిగూడెం గ్రామాల్లో సీఎం కేసీఆర్, మంత్రి జగదీష్ రెడ్డి, ఎమ్మెల్యే కిశోర్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యాయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, సర్పంచ్ గంగదెరి వెంకటమ్మ, ఉపసర్పంచ్ కుంట్ల రేణుకగోవర్ధన్‌రెడ్డి, జిల్లా నాయకుడు మొరిశెట్టి ఉపేందర్, సర్పంచ్ బైరబోయిన సునీత రామలింగయ్య, మార్కెట్ డైరెక్టర్ అనిరెడ్డి శేఖర్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

నాగారం : రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా మండలంలోని నాగారం, ఫణిగిరి గ్రామాల్లో ఉన్న రైతు వేదికల వద్ద గురువారం బీఆర్‌ఎస్ నాయకులు సీఎం కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు గుండగాని అంబయ్యగౌడ్, దోమల బాలమల్లు, పాదిల రమేష్, కూరం వెంకన్న, చిల్లర చంద్రమౌళి, కేశగాని అంజయ్య, చిప్పలపల్లి సోమయ్య, ఎల్క సైదులు, దేవరకొండ మురళీ, శేఖర్‌రెడ్డి, ఆవుల సతీష్, సుధాకర్ పాల్గొన్నారు.

నూతనకల్ : రైతులకు రుణమాఫీ చేయడంపై గురువారం మండల కేంద్రంలోని రైతువేదక వద్ద కేసీఆర్ చిత్రపటానికి బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ గోరుగంటి మోహన్‌రావు, పన్నాల మల్లారెడ్డి, నకిరేకంటి వెంకన్న, బద్దం ప్రశాంత్‌రెడ్డి, బద్దం వెంకట్‌రెడ్డి, బండారు లింగారెడ్డి, బత్తుల విజయ్, అనంతుల వెంకన్న పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ అని జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య, పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి అన్నారు. రైతులకు రుణమాఫీ చేయడంపై బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంతోపాటు అన్నారం, అనాజిపురం, దూపహాడ్, చీదెళ్ల గ్రామాల్లో రైతు వేదికల వద్ద సీఎం కేసీఆర్, మంత్రి జగదీష్‌రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి, గుర్రం అమృతారెడ్డి, జూలకంటి వెంకట్‌రెడ్డి, వావిళ్ల రమేష్‌గౌడ్, పాదిల నాగార్జున, రఫీ, చిట్టెపు నారాయణరెడ్డి, దంతాల వెంకన్న, రాధాకృష్ణ, గోపి, రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : సీఎం కేసీఆర్ రైతు రుణ మాఫీ చేస్తామని ప్రకటిచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్ఏ.రజాక్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో బాణ సంచా కాల్చి సంబరాలు జరిపారు. అనంతరం సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల పోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, జిలకర్ర చంద్రమౌళి, మల్లు కళింగారెడ్డి, వెంకట్‌రెడ్డి, మధుసూదన్ పాల్గొన్నారు.


నాగారం : ఫణిగిరిలో..


పెన్‌పహాడ్‌లో..


మద్దిరాలలో..

పంటల పరిశీలన

మద్దిరాల : ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పంటలు ఎలా ఉన్నాయో తెలుసుకునేందుకు మండల వ్యవసాయ అధికారి వికాస్‌పాటిల్ గురువారం చందుపట్ల గ్రామ రైతుల పంటలను పరిశీంచారు. కార్యక్రమంలో రైతు వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

జీవాలకు టీకాలు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని ఉయ్యాలవాడ, తిమ్మాపురం గ్రామాల్లో గురువారం జీవాలకు మూతివాపు రోగం నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ బి.అర్జున్, వీఎల్‌ఓ కేఎస్‌ఎస్. పద్మ, వి.యాకస్వామి, జీవాల పెంపకందారులు పాల్గొన్నారు.

విరాళాల సేకరణ

నూతనకల్ : కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడం కోసం విరాళాలు సేకరిస్తున్నట్లు సీపీఎం మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో వరద బాధిత కుటుంబాలకు సహాయ నిధిగా విరాళాలను సేకరించే కార్యక్రమంలో గురువారం ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు వీరబోయిన రవి, మడ్డి అంజిబాబు, ఒగ్గు వెంకన్న పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నాగారం : మండల పరిధిలోని పసునూర్ గ్రామానికి చెందిన పాదిల వెంకన్న భార్య పాదిల సోమలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందింది. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ ఎస్సీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు నాగరిగారి ప్రీతం గురువారం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనతో పాటు కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

తిరుమలగిరి : జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసే కార్యక్రమాన్ని జలాల్‌పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి మల్లెల వందన, సీహెచ్‌ఓ బిచ్చునాయక్, స్వరూపకుమారి, పల్లె డాక్టర్లు శిరీష, టీచర్లు మురళీ, సుష్మిత, మాధవి, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని గురువారం బాలెంలలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం, డీఐఓ డాక్టర్ వెంకటరమణ, వైద్యాధికారి స్రవంతి, సాహితి, సీడీపీఓ కిరణ్మయి, సబిత, నరసింహ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : కుంచమర్తి ప్రాథమికోన్నత పాఠశాలలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యాయాదవ్, అర్వపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీని ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంఈఓ బాలునాయక్, సర్పంచ్‌లు బైరబోయిన సునీతరామలింగయ్య, ఉగ్గం ఉపేంద్రలింగరాజు, డాక్టర్ హర్షద్, సీహెచ్‌ఓ చరణ్, హెచ్‌ఎంలు జెల్లా ప్రసాద్, రత్నకుమారి, కార్యదర్శి రవీందర్‌రెడ్డి, ఏఎన్‌ఎంలు జ్యోతి, నాగరాణి, ఉపాధ్యాయులు, ఆశాకార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : విద్యార్థులు నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని మండల వైద్యాధికారి భవాని అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ ధరావతు కుమారి బాబు నాయక్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జూలకంటి సుధాకర్‌రెడ్డి, సూపర్‌వైజర్ శిరోమణి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : విద్యార్థులు తప్పకుండా వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని మండల వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమార్, ఎంఈఓ ధారాసింగ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే కస్తూరిబా పాఠశాలలో నులి పురుగుల మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రంగమ్మ, అన్నపూర్ణ, ప్రధానోపాధ్యాయుడు శంకర్ నాయక్, సుధాకర్ గౌడ్, లింగయ్య, ఉపాధ్యాయులు, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


తిరుమలగిరి : జలాల్‌పురంలో ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్న ప్రజాప్రతినిధులు, వైద్యసిబ్బంది


సూర్యాపేట రూరల్ : విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ